# కామదాన కర్త్రి

'శృంగార సంగ్రామం అనుభవనీయమేనా ?
వీక్షణనీయము కూడానా ?'

రచయిత :

వి. లింగమూర్తి

ఆమె ఒక మహారాజు ముద్దుతనయ. సౌందర్యరాశి. విద్యావతి. ఒక స్వాతంత్ర్య దేశాధీశుని యిల్లాలు. కాని 'అంచుకి తొగురు తక్కువన్నట్టు' మంగళసూత్రధారణమైన మరుక్షణంలో మరణించేడు పతి. ఆమె యిప్పుడు విగతపతి. లోకానికి విధవరాలు.

పుట్టినింటివారిచ్చిన సిరులు, మెట్టినింటివారి రాజ్యము ఆమెకే చెందేయి. మహారాజ్ఞి ఐంది. రాజ్యమెందుకూ, ఆమెకు? దగ్గర వారసులకు కబురుచేసి ధారాదత్తంచేసింది రాజ్యమంతా. పుట్టింటే కాలంగడప నిశ్చయించుకుంది. చిన్నప్పట్నించి ఆమహావ్యక్తిని పెంచిందొక దాది. యింకా కంటిరెప్పలా చూస్తూవుంది. ఆమె తల్లిదండ్రుల దుఃఖము కన్నా దాదిదుఃఖ మధికమైంది.

ఒకనాడు తైలాభ్యంగనస్నానంచేస్తున్నాది ఆమె. దాది దగ్గిరే నిల్చుని సపర్యలు చేస్తున్నాది. నిర్వీర్యుల్నికూడా వీర్యవంతులుగాచేసే ఆమె అంగసౌష్ఠవం,అనంగరంగడ్ని భ్రమింపచేసే ఆమె అందం దాది దుఃఖాన్ని రెట్టించేయి. దాది కన్నీటి బొట్టొకటి ఆమెపై బడ్డాది. ఆమె తీక్షణవీక్షణాలతో ప్రశ్నించింది కారణమేమిటని. కారణం దాచలేదు దాది. ఆమె సౌందర్యము, యౌవనము అడవిగాచిన వెన్నెలలా-బూడిదలో పోసిన పన్నీరులా వ్యర్థమయినందుకు విచారిస్తున్నట్టు తెలియజేసింది.

'అది గతజలసేతుబంధనముకదూ'

'అవును తల్లీ'

'ఈదేహము పునరార్పితము చేయరాదు. కా...'

'కాని ఏమి తల్లీ'

'శృంగార సంగ్రామం అనుభవనీయమేనా, వీక్షణనీయముకూడనా'

'అమాయకురాలవు.'

... ... ... ...

ఏలినవారు కబురుపంపిన తాబేదారు రాముడు వచ్చేడని మనవి అన్నాది పరిచారిక.

'రాముడూ'

'చిత్తం ఏల్నివారు కటాక్షించాల.'

'నీవయస్సెంతరా ?'.

'నాకు తెల్దుకానండి మహాప్రభో పెద్దబగాది * బాగా జ్ఞాపకముందండి.'

'పాతికే వుంటాయన్నమాట'

'చిత్తం ఏలోరికే తెలియాలి'

'ఇవాళ్నించి నువ్వు సింహద్వారం వద్ద కాకుండా ఆ ఎదురుగుండా గదిలో వుంటూవుండు. నీకేదియిష్టమో అది వంటవారితో చెప్పి చేయించుకో. జనానా సుమా జాగ్రత్తగా వుండాలి.'

'నానేం తప్పుచేసేను? అమ్మా! క్షమించాల ఏలిన గాడ్ని.'

'అపుర్రా. నీవిషయం కనుక్కున్నాను. నువ్వు తప్పుచెయ్యలేదులే. పో'

రాముడు వెళ్ళిపోయాడు అది అదృష్టమో, దురదృష్టమో కూడా విచక్షణ చెయలేని మనస్సుతో. చక్కనైన భోజనం, సౌఖ్యమైన నివాసం, యౌవన సుందరాంగులతో నిండిన వాతావరణం రాముడి మనస్సులో మదనోత్సాహాన్ని వుద్రేకింపచేసేయి. తన ప్రభ్విదగ్గిరకు పోయాడు. తానక్కడ వుండడం కష్టసాధ్యమని మనవిచేసుకున్నాడు: చేసుకో లేక, చేసుకోలేక.

ఆమె గుర్తించింది రాముడి మనస్థితి. చిరునవ్వుతో చెప్పింది యింక రెండు రోజులుండాలని. కాలాన్ని నిందించుకుంటూ కదలి వెళ్ళేడు రాముడు.

అందానికి, అంగ సౌష్ఠవానికి పేరెన్నికగన్న వెలయాలికి కబురుపంపిం

* విశాఖపట్టణ మండలవాసులు పెద్ద గాలివానకు పర్యాయపదంగా దీనిని వాడతారు.

దామె ఆనాటి మధ్యాహ్నం.

'నీవు ధనంతో లేకదూ నిమిత్తం?' అని ప్రశ్నించింది వెలయాల్ని. ఆమె.

'కులధర్మ మంతే' అని జబాబు చెప్పింది గణిక.

'రెండురోజులు మారాముడ్ని శృంగారక్రీడాభిరాముడ్ని చెయ్యాలి. మంచి యౌవనవంతుడు సుమా, నీవు కోరినంత ధనమిస్తాను.' అంటూ ఆజ్ఞాపించింది ఆమె.

... ... ...

ఆరాత్రి రాముడి శయనాగారము శృంగార సంగ్రామ రంగ తలంగ మార్చబడ్డాది. దేదీప్యమానంగా దీపాలు పెట్టేరు. తన్నుతా నమ్మలేకుండావున్నాడు రాముడు. ఆమెత్తని పరుపుపై శరీరం వాల్చేడు.

ఓరగిల వేసిన తలుపు తోసుకవచ్చింది వెలయాలు. కలో, భ్రమో అనుకున్నాడు. కాని తన సరసనే చేరుకుందాసాని. కలలో మాత్ర మా సౌఖ్యమెందు కనుభవించరాదని చేతులుచాచి ఆహ్వానించేడు. అప్పుడే ఆసరసశృంగార సుధా సముద్రానికి, యువతిల ప్రపంచానికికూడా సంపూర్ణచంద్రోదయమైంది. శర్వాకర్తిగా అడుగుల చప్పుడు వినబడ్డాయి యిద్దరికి. కాని సంగ్రామనిమగ్నులకు అన్యశబ్దాలతో నిమిత్తంలేదుకదూ. వర్ణనాతీతంగావుంది వారి ఆనందం.

కొంతదూరంలో మెత్తని కుర్చీలో కూర్చుని చూస్తున్నదిఆమె. ఆకామదాత్రి ఆమె. వాళ్లుకూడా చూచిచూడనట్టూరకున్నారు. ఆమె నయనాలతో కొంతతడ వానందించి వెళ్ళి పడుకుంది.

మర్నా డుదయం దాదితో చెప్పింది శృంగార సంగ్రామం వీక్షణీయము కూడానని.

నాడుమొదలు ఆ మెయిట్టాంటి కామదాన మెందరెందరికో చేస్తూవుండేది. ప్రతిదినం ఆమె వీక్షిస్తూవుండేది. అంతటితో తృప్తిపడేది. వింత తృప్తి, వింత ఆనందం.

[ఇది ఒక సంస్థానాధిపతి యింట్లో జరిగిన యథార్థవిషయం.]


స్త్రీలకు శిరోజములే అందము

జేమ్సు

కోకోనట్ ఆయిల్



శిరస్సునకు హానిచేయు సెంటు, ఆల్కాహాలుతో చేరిన హేరాయిలు వాడుటకంటె నిజముగా శుభ్రపరచిన కొబ్బరునూనె వాడిన మెదడును ప్రశాంతముగానుంచి శిరోజములను పెంచును.

మా జేమ్సు కోకోనట్ ఆయిలు అసలు కొబ్బరినూనెలోని మలినపదార్థములనుతీసి నవీనపద్ధతులతో శుభ్రము చేయబడినది.

ఇందులో - మల్లి - గులాబి. వగైరా సువాసనలు దొరుకును.




జేమ్సు ఫర్ఫ్యూమరీ కంపెనీ, మద్రాసు.